# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్

ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 10 అక్టోబరు, 2026 | పేజీలు : 08


## బతుకమ్మ ఘాట్ వద్ద శుభ్రత పనులు




ప్రజాపక్షం/రామగుండం : రామగుండం పట్టణం ఎకాలనీలోని బతుకమ్మ ఘాట్ చెట్లు, పొదలతో అపరిశుభ్రంగా మారిన విషయమై ఈనెల 5న 'బతుకమ్మ' ఘాట్ ఇలా..మహిళలు ఆడేదెలా..! అనే శీర్షికన ప్రజాపక్షంలో ప్రచురితమైన కథనానికి రామగుండం నగరపాలక అధికారులు స్పందించారు. శుక్రవారం జెసీబీ వాహనంతో బతుకమ్మ ఘాట్‌కు సంబంధించి నీటి కాలువకు ఇరువైపుల చెట్లు, పొదలు తొలగించి శుభ్రం చేశారు. చుట్టూ పరిసరాల్లో మహిళలు బతుకమ్మ ఆడేందుకు వీలుగా నేల చదును చేపట్టారు. అదేవిధంగా బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు వీలుగా నీటి కాలువ వద్ద దారి సౌకర్యం కల్పించారు.

## రైల్వేస్టేషన్‌లో ఉచిత వైద్యం



కలెక్టర్ కె.హరిత

ప్రజాపక్షం / కాగజ్‌నగర్: రైల్వే స్టేషన్‌లో అందుబాటులోకి వచ్చిన లైఫ్‌లైన్ రైలు ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కె.హరిత సూచించారు. శుక్రవారం కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్‌లోని లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్‌లో ఏర్పాటు చేసిన పలు వైద్య విభాగాలను ఆమె పరిశీలించారు. ఇంపాక్ట్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి నవంబర్ 4 వరకు ఇక్కడ ఉచిత వైద్య పరీక్షలు, చికిత్సలు అందించనున్నట్లు తెలిపారు. వైద్యం కోసం వచ్చే బాధితులు తప్పనిసరిగా ఆధార్ కార్డు వెంట తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ ఉచిత సేవలపై గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, వైద్య బృందం, రైల్వే పోలీసులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో పత్తి కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు

అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



ప్రజాపక్షం/కరీంనగర్: 2026–27 పత్తి మార్కెటింగ్ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు.శుక్రవారం కరీంనగర్‌లో పత్తి కొనుగోళ్లకు సంబంధించి నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో డిఎల్‌సి సభ్యులు, స్థానిక పర్యవేక్షణ కమిటీ సభ్యులు, వ్యవసాయ విస్తరణ అధికారులు,వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ కార్యదర్శులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు ,ఇతర సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు పత్తి కనీస మద్దతు ధర, నాణ్యత ప్రమాణాలు, కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ విధానంపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలోని అన్ని జిన్నింగ్ మిల్లుల్లో తూనిక యంత్రాల స్టాంపి ంగ్, క్యాలిబ్రేషన్‌ను సంబంధిత అధికారులు తనిఖీ చేయాలని, అగ్నిమాప క పరికరాల లభ్యత , పనితీరు ను అగ్నిమాపక శాఖ అధికారులు పరిశీలించాలని సూచించా రు. పత్తి కొనుగోళ్లకు అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్లు, ఆధార్ ఆథెంటికేషన్ పరికరాలను జిన్నింగ్ మిల్లుల యజమానులు సమకూర్చాలని తెలిపారు. రైతులకు సకాలంలో కొనుగోలు సదుపాయం కల్పించేందుకు నోటిఫై చేసిన అన్ని జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు కార్యకలాపాలను ప్రారంభించేలా సిసిఐ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కౌలు రైతుల నమోదు ప్రక్రియ, అవసరమైన లాగిన్ ఐడీల వినియోగంపై వ్యవసాయ విస్తరణ అధికారులకు తగిన శిక్షణ అందించాలని సూచించారు. ఈ అంశాలపై సంబంధిత శాఖలతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో కొంతమంది వ్యవసాయ విస్తరణ అధికారులు మరణించిన రైతులు మరియు ఎన్‌ఆర్‌ఐ రైతుల నమోదు, ఆధార్ ఆథెంటికేషన్‌కు సంబంధించి ఎదురవుతున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యల పరిష్కారానికి సంబంధిత ఉన్నతాధికారుల నుంచి అవసరమైన మార్గదర్శకాలు పొందే అంశాన్ని పరిశీలించనున్నారు. పత్తి కొనుగోళ్ల ప్రక్రియలో రైతులకు పారదర్శకమైన సేవలు అందిస్తూ, కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు.

## 'ఆల్ఫోర్స్' విద్యా సంస్థల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు




## పేదలకు మెరుగైన వైద్యం



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ప్రజాపక్షం/వేములవాడ టౌన్: పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు చిన్నారుల్లో పోషకాహార లోపం, పుట్టుకతో వచ్చే ఆరోగ్య సమస్యలను తొలిదశలోనే గుర్తించి తగిన చికిత్స అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ ఏరియా ఆసుపత్రి ఆవరణలో 9వ పోషణ మాసం ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సామూహిక సీమంతాలు, అన్న ప్రాసనలు నిర్వహించారు. ఆసుపత్రిలో బేరా యంత్రాన్ని ప్రారంభించారు. డీ ఈ ఐ సీ కేంద్రంలో దాదాపు 18 మంది పిల్లలు ఫిజియోథెరపీ ద్వారా శారీరక ఇబ్బందులు దూరమై ఇప్పుడు నడుస్తున్నారని పలువురు తల్లితండ్రులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. పోషణ మాసం సందర్భంగా వివిధ రకాల కూరగాయలు, ఆకు కూరలు, బెల్లం, నువ్వులు బాలామృతంతో సిద్ధం చేసిన ఆహార పదార్థాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందించడంతో పాటు ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు నాణ్యమైన, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులను తల్లుల మాదిరిగా అంగన్‌వాడీ టీచర్లు సంరక్షిస్తున్నారని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అంగన్‌వాడీ భవనాలు, మహిళా స్వయం సహాయక సంఘాల స్త్రీ శక్తి భవనాల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు సమకూరుస్తున్నారని వెల్లడించారు.

## బ్రిడ్జి నిర్మాణ పనుల్లో మరింత వేగం

కలెక్టర్ గరిమ అగ్రవాల్



ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల : గంభీరావుపేటలింగన్నపేట మధ్య హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఆర్‌అండ్‌బి ఆధ్వర్యంలో గంభీరావుపేటలింగన్నపేట మధ్య హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతుండగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధికారలకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసేందుకు కార్మికుల సంఖ్య మరింత పెంచాలని ఆదేశించారు. 160 మీటర్ల మేర బ్రిడ్జి రెండు వైపులా కలిపి 300 మీటర్లమేర అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను నాలుగు నెలల్లో పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. వారం రోజుల్లో బ్రిడ్జి పక్క నుంచి అప్రోచ్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి రాకపోకలు పునరుద్దరించాలని సూచించారు. ఆర్ అండ్ బి అధికారులు పనులను పరిశీలించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆర్ అండ్ బి ఈఈ భీమ్లానాయక్, డీఈ శాంతయ్య, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపిడివో రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల సంరక్షణకు పకడ్బందీగా చట్టం అమలు

## కలెక్టర్ గరిమ అగ్రవాల్



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల :** వయో వృద్ధుల, తల్లిదండ్రుల సంర్క్షణకు చట్టం పకడ్బందీగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ స్పష్టం చేశారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ తోపాటు ఎస్పి మహేష్ బి గితే హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వయో వృద్ధుల తల్లిదండ్రుల సంక్షేమానికి అమలు చేస్తున్న చట్టాలు, పథకాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మణాచారి వృద్ధుల సంరక్షణ చట్టాలు, ఉపయోగాలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ వృద్ధుల నుంచి గౌరవం, మర్యాద సంస్కృతి, సంప్రదాయాలు, విశేషమైన అనుభవాలు ఇప్పటితరం వారు తీసుకోవాలని సూచించారు. వృద్దులు తాము జీవితాంతం కష్టపడి సంపాదించిన ఆస్తిని మొత్తం తమ పిల్లల పేరిట చేయవద్దని సూచించారు. ఒకవేళ చేయాల్సి వస్తే తమ సంరక్షణ చూడకపోతే వెనక్కి తీసుకుంటామనే నిబంధన పెట్టి చేయాలని తెలిపారు. వృద్ధ మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించిందని తెలిపారు. జిల్లాలో 469 సంఘాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని డే కేర్ సెంటర్ సేవలు ఉన్నాయని వాటిని వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వృద్దులు సమాజ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. సంఘాలుగా ఉండాలని సూచించారు.

**వృద్ధులు సంప్రదించాలి**

వృద్ధులు తమకు వచ్చిన ఇబ్బందులు తెలియజేసేందుకు పోలీస్ స్టేషన్‌కు రావచ్చని జిల్లా ఎస్పిమహేష్ బి గితె తెలిపారు. పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని వివరించారు. వారికి అండగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మణాచారి, ఆర్‌డిఒలు శ్రీధర్ బాబు, కేవస్ బీ కుమారి, డిఆర్‌డిఒ లక్ష్మీనారాణ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్రెడ్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సౌమ్య, వృద్ధసంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాన్షీరామ్ 20వ వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బిసి, ఎస్‌సి, ఎస్‌టి జెఎసి ఆధ్వర్యంలో బహుజన సమాజ్ పార్టీ (బి.ఎస్.పి) వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షీరామ్ 20వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.బిసి, ఎస్‌సి, ఎస్‌టి జెఎసి ప్రధాన కార్యదర్శి గంగాధర మధుసూదన్,నాయకులు దాసర పు సదానందం,చీపెల్లి పోచయ్య,సుమన్, పాల్గొన్నారు.

# బ్లాక్ డే నిరసన



**ప్రజాపక్షం / మానకొండూర్ :** భారత ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని ఓట్ల దొంగతనానికి వ్యతిరేకంగా మరో స్వాతంత్ర్య పోరాటానికి నాంది పలకాలని కాంగ్రెస్ పార్టీ మానకొండూర్ మండల కమిటీ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎఐసిసి, టిపిసిసిపిలుపుమేరకు శుక్రవారం మండల కేంద్రంలో కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై బ్లాక్ డే నిరసన కార్యక్రమం నిర్వహించారు. బిజెపి ఓటు చోరికి వ్యతిరేకంగా పోరాడుతున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి ఎంపిలపై జరిగిన లాఠీ ఛార్జిని నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం బిజెపి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అనుబంధ సంస్థల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, సర్పంచులు, ప్యాక్స్ చైర్మన్‌లు, డైరెక్టర్లు, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్, ఉప సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ,ఫ్రెషర్స్ డే

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు, ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇంటర్మీడియట్ విద్యాధికారి వై. రమేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ వేడుకల్లో తహసిల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో గణేష్,ఎస్ఐ నవీన్, కళాశాల ప్రిన్సిపాల్ ఆసం సంజీవ్ కుమార్,కళాశాల ఆధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గానికి కేంద్ర మంత్రి అభినందన



**ప్రజాపక్షం / కొత్తపల్లి :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికల ద్వారా ఎంపికైంది. డిప్యూటీ కోఆపరేటివ్ ఆఫీసర్ సమక్షంలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. చైర్మన్ సంగెం లక్ష్మణ్‌రావు, వైస్ చైర్మన్ ఊట్కూరి రాధాకృష్ణ రెడ్డి, చీఫ్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ పెండ్యాల కేశవరెడ్డి, స్టేట్ ఈసీ మెంబర్ కుందారపు మహేశ్వర్, కోశాధికారి గోనే శ్రీనివాస్, యూత్ కోఆర్డినేటర్ మొగిలోజు రాకేశ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కోల అన్నారెడ్డి, పెద్ది విద్యాసాగర్, చిదుర సురేశ్, పి.శ్రీహరి రెడ్డి, రాగి శ్రీనివాస్, సాయిని నరేందర్, హనుమాండ్ల రాజిరెడ్డి, కనపర్తి మనోహర్ రావు, ఎలుగందుల మునీందర్ ఎన్నికయ్యారు. ఎంప్లాయిజెఎసిచైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సర్దార్ హర్మీందర్ సింగ్, టిఎన్‌జివోల సంఘం కరీంనగర్ టౌన్ అధ్యక్షులు మారుపాక రాజేశ్ భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన




**ప్రజాపక్షం/గొల్లపల్లి :** గ్రామీణ ప్రాంతాల్లో దృష్టి లోపాలతో బాధపడుతున్న నిరుపేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపేందుకు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.గొల్లపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జగిత్యాల వేద ఐ కేర్ హాస్పిటల్ సౌజన్యంతో మండల పరిధిలోని భీమ్రాజుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో సుమారు 60 మంది గ్రామీణులకు ఆధునిక పరికరాలతో సమగ్ర కంటి పరీక్షలు నిర్వహించారు.కంటి ఆరోగ్యంపై నిర్లక్ష్యం తగదు: డాక్టర్ రాజు (వేద ఐ కేర్ హాస్పిటల్)ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణులు డాక్టర్ రాజు మాట్లాడుతూ.. మానవ శరీరంలో అత్యంత కీలకమైన నేత్రాలన్ను నిరంతరం సంరక్షించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది శుక్లాలు దృష్టి మాంద్యం వంటి సమస్యలను తొలి దశలో గుర్తించక ఆర్థిక ఇబ్బందుల వల్ల నిర్లక్ష్యం చేసి చివరికి తీవ్ర దృష్టి లోపానికి గురవుతున్నారు. సమయానికి పరీక్షలు చేయించుకుంటే కంటి సమస్యలను ప్రాథమిక దశలోనే నివారించవచ్చు. గ్రామీణ ప్రజల వద్దకే అత్యాధునిక నేత్ర వైద్యాన్ని అందించడమే మా లక్ష్యం" అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజు బృందం రోగులను పరీక్షించి తగిన వైద్య సలహాలు మందులను అందజేశారు.

**పేదరికం చూపునకు అడ్డంకి కారాదు:** బొమ్మన కుమార్ (లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్)అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మన కుమార్ మాట్లాడుతూ.. ఆర్థిక స్తోమత లేక ఏ ఒక్కరూ అంధకారంలో మగ్గిపోకూడదన్నదే లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. సమాజ సేవలోనే నిజమైన తృప్తి ఉంది. గ్రామీణ నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు లయన్స్ క్లబ్ నిరంతరం ముందుంటుంది. నేటి శిబిరంలో కంటి చూపు మందగించిన వారికి భారం కాకుండా 70 శాతం రాయితీతో నాణ్యమైన కళ్లద్దాలను అందజేశాం. తీవ్ర సమస్యలతో బాధపడుతూ శస్త్రచికిత్స అవసరమైన 12 మందిని ఆపరేషన్ల నిమిత్తం ఆసుపత్రికి రెఫర్ చేశాం. వారికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలను అందిస్తాం అని వెల్లడించారు.

**సేవా కార్యక్రమాలు అభినందనీయం:** సర్పంచ్ కొలగాని శ్రీలత గంగాచారిగ్రామ సర్పంచ్ కొలగాని శ్రీలత గంగాచారి మాట్లాడుతూ.. తమ గ్రామంలో నిరుపేదల కోసం ఇలాంటి మహత్తర సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమన్నారు. నిరుపేదలు, వృద్ధులకు కంటి చూపును ప్రసాదించడం దైవకార్యంతో సమానం. వేల రూపాయలు వెచ్చించి పట్టణాలకు వెళ్లి వైద్యం చేయించుకోలేని వారికి గ్రామ పంచాయతీ ముంగిట్లోనే పరీక్షలు చేసి, రాయితీపై అద్దాలు అందించడం గొప్ప విషయం. మా గ్రామంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ ప్రతినిధులకు, వేద ఐ కేర్ ఆసుపత్రి వైద్య బృందానికి గ్రామస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొమ్మన రాజమ్మ, లయన్స్ క్లబ్ కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి సురేష్, వైద్య సిబ్బంది నారాయణ గ్రామ పెద్దల కంది స్వామి,జనార్ధన్ వార్డు సభ్యులు రేవెల్ల కుమార్, కొలగాని ప్రవీణ, దీవెన, సామల రాజేశ్వరి,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం: ఎస్‌పి

**ప్రజాపక్షం/జగిత్యాల :** దసరా పండుగ సందర్భంగా చాలామంది తమ స్వగ్రామాలకు, ఇతర ప్రాంతాలకు ప్రయాణాలు చేస్తుంటారని, ఇదే అదనుగా భావించి దొంగలు ఇళ్లలో చోరీలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్‌పిఅశోక్ కుమార్ సూచించారు.జిల్లా పరిధిలో చోరీల నియంత్రణకు పోలీసు శాఖ తరఫున అన్ని అవసరమైన చర్యలు చేపడుతున్నామని, రాత్రి వేళల్లో పోలీసు గస్తీని ముమ్మరం చేసినట్లు ఎస్‌పి తెలిపారు. ప్రజల్లో అవగాహన కల్పిస్తూ అప్రమత్తం చేస్తున్నామని పేర్కొన్నారు.తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా,అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 112 కు సమాచారం అందించాలని కోరారు.

# ఎఎంసి రేసులో బిసి నేత

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవీకాలం ముగియడంతో తదుపరి పదవికి జనరల్ మహిళ స్థానం కావడంతో అధికార పార్టీలోని నేతలు ఒక్కొక్కరు పావులు కదుపుతుండగాబిసిసామాజిక వర్గానికి చెందిన నేత గాజుల రాజారెడ్డి తనదైన శైలిలో ముందుకు సాగుతున్నాడు. కాగా 2009 నుండి జువ్వడి రత్నాకర్ రావుతో పార్టీకి పనిచేస్తూ 2014లో జువ్వడి నర్సింగరావు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయగా వెన్నంటే ఉండి జువ్వాడి బ్రదర్స్‌లకు అత్యంత సన్నితుడుగా పేరొందిన బీసీ సామాజిక వర్గంలోని మున్నూరు కాపు కులానికి చెందిన గాజుల రాజారెడ్డి పదవిని ఆశిస్తున్నారు.మండలంలో ఇప్పటివరకు ఉన్న పదవుల్లో ఇతర సామాజిక వర్గాలకు చెందిన వారు కొనసాగుతుండగా బీసీ సామాజిక వర్గానికి చెందిన తనకే ఏఎంసి పదవి దక్కుతుందని,అధిష్టానం ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయని రాజారెడ్డి పదవిని ఆశిస్తున్నారు.

# బీర్‌పూర్ మండల పాఠశాలలో జిల్లా విద్యాశాఖాధికారి ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/బీర్‌పూర్:** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని పలు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ జీపీ బీర్ పూర్, ఎంపీపీఎస్ ఇంద్రనగర్ కాలనీ, మరియు జెడ్పీహెచ్‌ఎస్ నరసింహుల పల్లి పాఠశాలలను ఆయన సందర్శించారు. పాఠశాలలకు చేరుకున్న జిల్లా విద్యాశాఖాధికారికి విద్యార్థినులు ముందస్తు బతుకమ్మలు,రంగురంగుల పూల అలంకరణలతో సాంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. విద్యార్థుల ఉత్సాహాన్ని, వారిలోని సాంస్కృతిక ప్రతిభను డీఈఓ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన పాఠశాలల్లో ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞాన అమలు తీరును నిశితంగా పరిశీలించారు.నేరుగా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థుల చదవడం, రాయడం మరియు ప్రాథమిక గణిత నైపుణ్యాలను స్వయంగా పరీక్షించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా సాధించాలని, విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని డీఈఓ ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగభూషణం,ఉపాధ్యాయులు,సీఆర్‌పీలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బెదిరించి నగదు దోపిడీ.. నిందితుడి అరెస్ట్

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి గ్రామంలో సంకురి రాజేష్ ను చంపుతానని బెదిరించి పర్సుతో పాటు రూ.3 వేల నగదును లాక్కెళ్లిన ఏనుగు కృష్ణవంశీని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్ ఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల మేరకు ఈ నెల 7న రాజేష్ చెరువు వైపు వెళుతున్న క్రమములో అదే గ్రామానికి చెందిన ఏనుగు కృష్ణవంశీ చంపుతానని బెదిరింపులకు పాల్పడి బాధితుని వద్దనుండి పర్సుతోపాటు అందులో ఉన్న 3వేల రూపాయలను తీసుకొని తన పల్సర్ బైక్ పై పరారయ్యాడు. దీంతో అదే రోజు బాధితుడు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు శుక్రవారం అమ్మకపేట బస్టాండ్ వద్ద నిందితుడు ఏనుగు వంశీని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి రూ.2 వేల నగదును స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఎస్ ఐ నవీన్ పేర్కొన్నారు.

# కల్లుగీత వృత్తి - ఆధునీకరణ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** కల్లుగీత కార్మిక సంఘం ఏర్పడి 69 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా హైదరాబాదులోని సుందరయ్య కళా నిలయంలో ఉత్సవాలు, వృత్తిలో ఆధునీకరణ అంశంపై రాష్ట్ర సదస్సు అక్టోబర్ 14న జరుగుతుందని. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయవలసిందిగా బెల్లం కొండ వెంకటేశ్వర్లు గీత కార్మికులకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రం వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లం కొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులు రాష్ట్రంలో 37వేల 381 మంది కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు. వీరందరికీ ఎటు వంటి షరతులు లేకుండా పెన్షన్ ఇవ్వాలని, వృత్తి చేసే వారందరికీ కంఠమయ్య రక్షణ కవచం ఇవ్వాలని కోరారు. ఎన్నికల ప్రణాళికలో ప్రకటించినట్లు గీత కార్మికులందరికీ ద్విచక్ర వాహనాలు ఇస్తామని, వృత్తిలో ఆధునీకరణ పద్ధతులు తీసుకువస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పిన దానిని ఆచరణలో అమలు చేసి చూపాలని డిమాండ్ చేశారు. సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సింగం సత్తయ్య గౌడ్, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్,బత్తిని శ్రీనివాస్ గౌడ్, పొన్నం అంజయ్య, శ్రీపతి తిరుపతి, ముక్కర పోశయ్య, సింగం బుచ్చయ్య, నేరెళ్ల రామయ్య, బొమ్మ గాని కొండయ్య, పల్లె శ్రీను ప్రభాకర్ నేరెళ్ల రాజా, పల్లె సత్తయ్య , మహేష్,బైరు లచ్చయ్య, నేరెళ్ల పాల్గొన్నారు.





## దుర్గామాత కమిటీకి రూ.లక్ష విరాళం

**ప్రజాపక్షం/బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలోని 3వ వార్డు రవీంద్రనగర్ దుర్గామాత నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయ్‌కుమార్ రూ.లక్ష విరాళం అందజేశారు. శుక్రవారం అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న అనంతరం విరాళం నగదును దుర్గామాత కమిటీ, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు, వార్డు ప్రజల ఆదరణతోనే తాను కౌన్సిలర్‌గా గెలుపొందానని, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజారోగ్యం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మండల పరిధిలోని హరిపురం, పోతారం గ్రామాల్లో రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలను శుక్రవారం ప్రజాప్రతినిధులు, సిబ్బందితో కలిసి తొలగించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలనే సంకల్పంతో హరిపురం, పోతారం గ్రామ సర్పంచ్‌లు మేంగని సమత తిరుపతి, ఊట్ల చరణ్ ల ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్లకు ఇరువైపులా దట్టంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు, ప్లాస్టిక్ కవర్లు, ఇతర వ్యర్థాలను సేకరించి గ్రామం వెలుపలికి తరలించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రతను పాటించడం ద్వారానే సీజనల్ వ్యాధుల బారి నుంచి ప్రజారోగ్యాన్ని కాపాడవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## శారీరక దృఢత్వానికి యువత ప్రాధాన్యం

సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న

**ప్రజాపక్షం/ముత్తారం :** మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీలేఖ, స్థానిక ఎస్సై లక్ష్మణ్, ఎంఇఒ శ్రీనివాస్, ఉప సర్పంచ్ నరేష్, వార్డు సభ్యులతో కలిసి రిబ్బన కట్‌చేసి జిమ్‌ను ప్రజా వినియోగంలోకి తెచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ముఖ్యంగా యువతకు శారీరక దృఢత్వం, ఆరోగ్య స్పృహను పెంపొందించాలనే ఉద్దేశంతో గ్రామపంచాయతీ నిధులను కేటాయించి ఈ ఓపెన్ జిమ్‌ను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భగవంతం, సంజీవ్, ఎఎంసి చైర్మన్ నర్సవ్వ, హెచ్‌ఎం రజిత, మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ రాజేష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయుల, స్థానిక నాయకులు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రకృతి ఆధారిత ఉత్పత్తుల తయారీతో వ్యవసాయ క్షేత్రం

ప్రారంభించిన సర్పంచ్
రెండ్ల శారద- కుమారస్వామి

**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలం కల్వచర్లకు చెందిన యాదగిరి పద్మావతి–శ్రీనివాస్ దంపతులు. సుమారు 3 ఎకరాల 20గుంటల విస్తీర్ణంలో దాదాపు 400 రకాల విత్తనాలను సేకరించి, వాటి ఆధారంగా 242 రకాల పంటలను సాగు చేస్తూ వైవిధ్యభరితమైన వ్యవసాయానికి నాంది పలికారు. పంటను పండించడమే కాకుండా విత్తనాల వైవిధ్యాన్ని కాపాడుతూ, ప్రకృతి ఆధారిత ఉత్పత్తుల తయారీతో తమ వ్యవసాయ క్షేత్రాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నారు. వీరు సాగు చేసిన పంట కోతను గ్రామ సర్పంచ్ రేండ్ల శారద–కుమారస్వామి ప్రారంభించడం ఈ కార్యక్రమంలో విశేషంగా నిలిచింది. విత్తనాల్లో వైవిధ్యం.. వ్యవసాయంలో కొత్త ఆలోచన వ్యవసాయం అంటే పెట్టుబడి పెట్టడం, పంట పండించడం, దిగుబడి కోసం ఎదురుచూడటమే కాదు.. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విత్తన సంపదను కాపాడుకోవడం కూడా ముఖ్యమేననే సందేశాన్ని యాదగిరి దంపతుల ప్రయత్నం అందిస్తోంది.

సుమారు 400 రకాల విత్తనాలను సేకరించి, 242 రకాల పంటలను సాగు చేయడం ద్వారా విభిన్న పంటలపై తమ ఆసక్తిని చాటుతున్నారు.ఒకే రకమైన పంటపై ఆధారపడకుండా అనేక రకాల పంటలను సాగు చేయడం ద్వారా వ్యవసాయంలో వైవిధ్యానికి ప్రాధాన్యమిస్తున్నారు అని సర్పంచ్ వివరించారు.

## 'నేడు' సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

హాజరుకానున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే
విజయ రమణారావు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతోపాటు క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ (ఎస్‌పిఎల్) సీజన్–2కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. శనివారం,10న సుల్తానాబాద్ జూనియర్ కళాశాల మైదానంలో లీగ్ ప్రారంభోత్సవం నిర్వహించనున్నారు.

మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డు కౌన్సిలర్ బాకం సాయి కిరణ్ తన సొంత ఖర్చులతో యువత కోసం మరో ముందడుగు వేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.లక్ష, ద్వితీయ బహుమతిగా రూ.50 వేల నగదు అందించనున్నారు. ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు హాజరై పోటీలను లాంఛనంగా ప్రారంభించనున్నారు.



ఈ కార్యక్రమానికి మండలంలోని సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల కౌన్సిలర్లు హాజరు కావాలని నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పిఎల్ ఆర్గనైజర్లు సందీప్‌తోపాటు తదితరులున్నారు.

### సామూహిక అత్యాచారం కేసులో
## నలుగురు నిందితులకు 20ఏళ్ల జైలు శిక్ష

రూ.11వేల జరిమానా విధించిన కరీంనగర్
ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం

పోలీస్ అధికారుల కృషిని
అభినందించిన కమిషనర్

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సామూహిక అత్యాచారం కేసులో నలుగురు నిందితులకు కరీంనగర్ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.11,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి ఆడెపు నీరజ ఈమేరకు తీర్పు ప్రకటించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలానికి చెందిన బాధితురాలు సుల్తానాబాద్ మండలంలోని కట్నపల్లి గ్రామ సమీపంలోని ఓ రైస్ మిల్లులో పనిచేస్తుండేది. 2025 సెప్టెంబర్ 6న నాలుగో నిందితురాలు బాధితురాలిని నమ్మించి మార్కెట్‌కు తీసుకెళ్లి, అనంతరం బెల్ట్ షాపులో మద్యం తాగించింది. దీంతో ఆమె అపస్మారక స్థితికి చేరుకోగా, మిగిలిన ముగ్గురు నిందితులు ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు అభియోగాలు నమోదయ్యాయి. ఈ విషయం బయటకు చెబితే చంపేస్తామని బాధితురాలిని బెదిరించినట్లు విచారణలో తేలింది. తర్వాత బాధితురాలు ఇంటికి వెళ్లి జరిగిన ఘటనను కుటుంబ సభ్యులకు తెలియజేయగా, వారి ఫిర్యాదు మేరకు సుల్తానాబాద్ పోలీస్‌స్టేషన్‌లో అప్పటి ఎస్‌ఐ జీవన్ కేసు నమోదు చేశారు. అనంతరం అప్పటి పెద్దపల్లి ఎసిపి పి. సింధుశర్మ పర్యవేక్షణలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నిందితులను అరెస్టు చేసి జైలుకు పంపించారు. అనంతరం రిటైర్డ్ ఎసిపి ఎం.డి. హబీబ్‌ఖాన్ కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. కృష్ణమూర్తి సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి సమర్థవంతంగా వాదనలు వినిపించారు. దీంతో నిందితులపై నేరం రుజువు కావడంతో న్యాయస్థానం నలుగురు నిందితులకు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతోపాటు ఒక్కొక్కరికి రూ.11,000 జరిమానా విధించింది. ఈ కేసులో నిందితులకు శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు చేసి, కోర్టులో సాక్ష్యాధారాలను సమర్పించిన పోలీసు అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు. పెద్దపల్లి డిసిపి భూక్య రాంరెడ్డి, ఎసిపి జి.కృష్ణ పర్యవేక్షణలో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టడంలో సహకరించిన సుల్తానాబాద్ సిఐ పొన్నమనేని రంజిత్ రావు, ఎస్‌ఐ పెట్టెం చంద్రకుమార్, కోర్టు కానిస్టేబుల్ వాసాల శ్రీనివాస్, పిసి1284 లైజన్ ఆఫీసర్ వోడ్నాల తిరుపతి రావు, ఎఎస్సై227తో పాటు విధులు నిర్వహించిన పోలీసు సిబ్బందిని కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

## వైద్యులు సమయపాలన పాటించాలి

కలెక్టర్ కె.హరిత

**ప్రజాపక్షం/సిర్పూర్ (టి) :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత ఆదేశించారు. శుక్రవారం సిర్పూర్ (టి) ప్రభుత్వ ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డులు, రికార్డులు, మందుల నిల్వలు, పరికరాల పనితీరును పరిశీలించారు. ఆసుపత్రిలో ఐదుగురు వైద్యులకు గాను కేవలం ఒక్కరే విధుల్లో ఉండటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా వైద్యులు విధులకు హాజరుకాకపోవడంపై విచారణ జరపాలని ఫోన్ ద్వారా డిఎంహెచ్‌ఒను ఆదేశించారు. మందుల కొరత లేకుండా చూసుకోవాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ధమ్మ క్రాంతి ర్యాలీ విజయవంతం చేయాలి

సమతా సైనిక్ దళ్ జిల్లా మార్షల్ రమాకాంత్ కాంబ్లే

**ప్రజాపక్షం/జైనూర్ :** ఈనెల 13 నుంచి 21 వరకు నిర్వహించనున్న ధమ్మ క్రాంతి ర్యాలీలో సమతా సైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆదిలాబాద్ జిల్లా సమతా సైనిక్‌దళ్ మార్షల్ రమాకాంత్ కాంబ్లే పిలుపునిచ్చారు. శుక్రవారం జైనూర్ మండల కేంద్రంలో ఆయన సంబంధిత వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్థాపించిన సమతా సైనిక్ దళ్ శతాబ్ది ఉత్సవాలను నాగపూర్‌లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు జైనూర్, సిర్పూర్ (యు), లింగాపూర్ మండలాల నుంచి సభ్యులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంబ్లే ఆనంద్, కాంబ్లే అశోక్, వాగ్మారే తదితరులు పాల్గొన్నారు.

## వాడీవేడిగా మండల సర్వసభ్య సమావేశం

అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు

**ప్రజాపక్షం/జైనూర్ :** జైనూర్ మండలపరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఫజల్ హాఖ్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా సాగింది. ప్రజా సమస్యలు, శాఖల పనితీరుపై ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీశారు. సోయినూర్ గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ శ్రవణ్ సభ దృష్టికి తెచ్చారు. గర్భిణులను వైద్య పరీక్షల కోసం ఆర్‌టిసి బస్సుల్లో తీసుకువెళ్లే దుస్థితి నెలకొందని, అంబులెన్స్ సదుపాయం ఎందుకు కల్పించడంలేదని మర్లవాయి సర్పంచ్ కనకప్రతిభ వైద్యాధికారులను ప్రశ్నించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరుకులు సరఫరా చేయకుండానే రికార్డుల్లో నమోదు చేస్తున్నారని పోచంలొద్ది సర్పంచ్ మనోహర్ ఆరోపించారు. సైబర్ నేరాలు, గంజాయి సాగుపై ప్రజల్లో అవగాహన పెంచాలని సిఐ రమేష్ సూచించారు. ప్రకృతి వ్యవసాయం, డిజిటల్ క్రాప్ సర్వే, ఇందిరమ్మ ఇళ్లు, స్మార్ట్ రేషన్ కార్డుల వివరాలను వ్యవసాయ అధికారి ఆనంద్‌రావు, ఎఇఇ సందీప్, తహశీల్దార్ బిర్ష వివరించారు. సభలో లేవనెత్తిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ప్రత్యేక అధికారి ఫజల్ హాఖ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి మధుకర్, పిహెచ్‌సి వైద్యాధికారి మురళీకృష్ణ, సిడిపిఒ సూపర్‌వైజర్ సంధ్యారాణి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కళాశాలలో తెలుగు అధ్యాపకులకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** ప్రభుత్వ జూనియర్ కళాశాల లోకేశ్వరం ముధోల్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యే రామారావు పటేల్ అనసూయ పవర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ కళాశాలల్లో ఉత్తమ అధ్యాపకులు ఎంపిక చేయగా అందులో భాగంగా లోకేశ్వరం జూనియర్ కళాశాలలోని తెలుగు అధ్యాపకులు బి.విట్టల్ ఎంపిక అయ్యారు.తమ కళాశాలలోని విట్టల్ ఎంపిక కావడంతో ప్రిన్సిపల్ విజయలక్ష్మి మరియు అధ్యాపకులు అభినందనలు తెలిపి తమ కళాశాలకు గర్వకారణమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌతమ్,మహేందర్, నవీన్,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యార్థులు ముందుకు సాగాలి

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** లక్ష్యం లేని ప్రయాణం గమ్యాన్ని చేరుకోలేదని, ప్రతి విద్యార్థి తాను భవిష్యత్తులో ఏమి కావాలనుకుంటున్నాడో స్పష్టమైన ధ్యేయాన్ని నిర్దేశించుకోవాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరశురాం సూచించారు. దిలావర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన నూతన విద్యార్థుల స్వాగత సత్కార (ఫ్రెషర్స్ డే) వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పదో తరగతి పూర్తి చేసుకుని కళాశాలలో అడుగుపెట్టిన విద్యార్థులకు ఈ దశ ఎంతో కీలకమని,కళాశాల జీవితం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి మరియు భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి చక్కని వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.కళాశాలలో ఏర్పడే కొత్త పరిచయాల్లో మంచి స్నేహాన్ని ఎంచుకోవడం ఎంతో ముఖ్యమని, స్నేహితుల ప్రభావం విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్రంగా ఉంటుందని పరశురాం తెలిపారు.క్రమశిక్షణ,పట్టుదల, స్పష్టమైన ధ్యేయంతో చదువులో ముందుకు సాగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం నూతన మరియు పూర్వ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటపాటలు సభికులను ఎంతో అలరించాయి.ఈ కార్యక్రమంలో జిల్లా మాధ్యమిక విద్యాధికారితో పాటు నిర్మల్ బాలుర జూనియర్ కళాశాల ఆచార్యులు (ప్రిన్సిపల్) తుకారాం,కళాశాల ఆచార్యులు పి. సుదర్శన్, సహాయక నిర్వహణాధికారి (ఏజీఎంసీ) రామారావు, ఇతర అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## ఇండియా కూటమి నిరసన ర్యాలీని విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించనున్న నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి కూచాడి శ్రీహరి రావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి అనుకూలంగా ఉందని ఆరోపించారు. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. స్థానిక మినీ ట్యాంక్ బండ్ అంబేద్కర్ చౌక్ నుండి ఉదయం 11 గంటలకు ర్యాలీ ప్రారంభమై ఆర్డీవో కార్యాలయం వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ నిరసన పాదయాత్ర ర్యాలీలో ఇండియా కూటమి నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి : భుజంగరావు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** సమాచార హక్కు చట్టాన్ని పకడ్బంధీగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ భుజంగరావు సమాచార హక్క చట్టం వారోత్సవాలను పురస్కరించుకుని రవీంద్రభారతిలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ నేతృత్వంలో ఆయా శాఖల అధికారులు ఎల్‌సీడీ తెరపై ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. సమాచార హక్కు చట్టం అమలు అవశ్యకతపై రాష్ట్ర గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లా ఇతర అతిథుల ప్రసంగాలను ఆలకించారు. జిల్లాకు అవార్డులు సాధించిప్రత్యేక గుర్తింపు తేవాలని అదనపు కలెక్టర్ సూచించారు. నిర్ణీత గడువు లోపు సమాచారా




న్నందిస్తూ రిజిస్ట్రర్లను పక్కాగా నిర్వహించాలన్నారు. లేని పక్షంలో అప్పీలేట్ అథారిటీ చేపట్టే చర్యలకు గురికావల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో గీత, బాలరాజు, అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థినీనులు సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలి

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** విద్యార్థినీలంతా సోషల్ మీడియాను పరిమితంగా, బాధ్యతాయుతంగా వినియోగించాలని మంచిర్యాల జోన్ షీ టీం ఎస్ఐ ఉషారాణి కోరారు. శుక్రవారం మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని వేంపల్లిలోని అభ్యాస జూనియర్ కళాశాలలో జరిగిన బతుకమ్మ సంబురాలలో పాల్గొని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు విద్యార్థినీలకు మహిళా భద్రత, సోషల్ మీడియా వినియోగం, సైబర్ నేరాలపై అవగాహణ కల్పించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగాను మహిళల ఆత్మగౌరవం, ఐక్యతను చాటేలా నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను బావితరాల వారికి అందించడంలో విద్యా సంస్థల అధ్యాపకులు , విద్యార్థినీల పాత్ర ఎంతో కీలకమని గుర్తుచేశారు. ప్రస్తుత కాలంలో యువత మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాకు ఎక్కువగా అలవాటు పడుతున్నారని అవసరానికి మించి ఫోన్లు ఉపయోగించడం వల్ల విలువైన సమయం వృథా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్ వంటి సోషల్‌మీడియా యాప్‌లను ఉపయోగించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారం ఫోటోలు, వీడియోలను అపరిచితులతో పంచుకోవచ్చని సూచించారు. సోషల్‌మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలను పంచుకునే ముందు వాటి వల్ల భవిష్యత్‌లో ఎదురయ్యే పరిణామాలను ఆలోచించుకోవాలని సూచించారు. కొందరు వ్యక్తిగత ఫోటోలను దుర్వినియోగం చేసి బెదిరింపులకు, బ్లాక్‌మెయిల్ లకు పాల్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు భయపడకుండా సమస్యలను దాచిపెట్టకుండా ధైర్యగా వెంటనే పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేయాలని అన్నారు. మహిళలు, విద్యార్థినీలు సోషల్‌మీడియాలో వేధింపులు, బ్లాక్‌మెయిల్ ఇతర ఇబ్బందులకు గురైతే షీ టీంను సంప్రదించవచ్చని ఎస్ఐ తెలిపారు. బాధితుల వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచుతూ చట్టపరిధిలో సమస్యలను పరిష్కరించేందుకు షీ టీం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# హెచ్ఐవి రహిత సమాజమే లక్ష్యం

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్

**ప్రజాపక్షం / నస్పూర్ :** హెచ్ఐవి రహిత సమాజ నిర్మాణమే ప్రధాన ధ్యేయమని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి ఐబి చౌరస్తా వరకు నిర్వహించిన బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ప్రజల్లో అపోహలు, బాధితులపై వివక్షను తొలగించేందుకు కళాజాత బృందాలతో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 2,832 కేసులు నమోదు కాగా, రామగుండం, రిమ్స్ కేంద్రాల్లో ఎఆర్‌టి చికిత్సలు అందిస్తూ వైరస్ లోడ్‌ను నియంత్రించామని వెల్లడించారు. హెచ్ఐవి నియంత్రణలో 95–95–95 లక్ష్యంతో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని వివరించారు. ఈ




కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, దిశా సమన్వయకర్త నీలిమ, వైద్య సిబ్బంది కాకిరాల వెంకటేశ్వర్లు, ధూప్‌సింగ్, రషీద్, పద్మ, సురేందర్, శ్రీనివాస్, సంతోష్, రాజేష్, ఆశా కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అవగాహణ పెంచుకుంటేనే క్యాన్సర్ వ్యాధిని నియంత్రణ

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** ప్రస్తుత తరుణంలో క్యాన్సర్ మహమ్మారిని అరికట్టడానికి ఈ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహణ ఎంతో అవసరమని యశోద సికింద్రాబాద్ ఆసుపత్రి అంకలాజిస్టు వైద్యులు మచ్చ కిరణ్ తెలిపారు. శుక్రవారం మంచిర్యాలలో క్యాన్సర్ వ్యాధిపై మెరుగైన వైద్య చికిత్సల విషయంలో అవగాహణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తెలుగు రాష్ట్రాలలో ఇటీవల కాలంలో క్యాన్సర్ వ్యాధి గ్రస్తుల సంఖ్య పెరుగుతుందని ఇందుకు ప్రధానంగా జీవనశైలిలలో మార్పులు, పొగాకు వినియోగం, ఆవగాహణ లోపం కారణాలని అన్నారు. క్యాన్సర్‌ను ప్రారంభదశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే కోలుకునే అవకాశాలు అధికంగా ఉంటాయని తెలిపారు. నోటిపుండ్లు, తగ్గని దగ్గు, శరీరంపై గడ్డలు వంటి లక్షణాలు ఉంటే వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని కోరారు. 40 సంవత్సరాలు దాటిన మహిళలకు క్రమంగా ఆరోగ్య పరీక్షలను చేయించుకోవాలని రొమ్ము క్యాన్సర్‌ను స్వీయ పరీక్షలతో పాటు వైద్యుల సలహా మేరకు మామోగ్రఫి, పాప్ స్మియర్ పరీక్షల ద్వారా గుర్తించవచ్చని, అలాగే పొగతాటే పురుషుల్లో నోటిక్యాన్సర్ ఎక్కువగా వస్తుందని అనేక రకాలుగా ఉంటే క్యాన్సర్‌ను మొదటి, రెండవ దశల్లోనే గుర్తించే చికిత్స అందించి నివారించవచ్చని తెలిపారు. తమ యశోద ఆసుపత్రిలో ఆధునిక రేడియేషన్ , సాంకేతిక, రోబోటిక్ శస్త్రచికిత్సలు సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం మూడవ, నాల్గవ దశల్లో క్యాన్సర్ ఉన్న రోగులకు సరైన సమయంలో శస్త్రచికిత్సలు, కిమోతెరపీల ద్వారా వారి జీవితకాలాన్ని పెంపొందించుకుంటున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో యశోద సికింద్రాబాద్ ఆసుపత్రి మేనేజర్ అంకం మల్లేష్ పాల్గొన్నారు.




## బతుకమ్మ వేడుకలకు పారిశుద్ధ్య పనులు

### సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్

**ప్రజాపక్షం/జన్నారం:** బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గ్రామ పంచాయతీ పరిధిలోని 14 వార్డుల్లో పారిశుధ్య పనులు చేపట్టినట్లు పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ తెలిపారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు జరుపుకునేలా బతుకమ్మ ఆడే ప్రాంగణాలను బ్లేడ్ ట్రాక్టర్, ఎంపిడబ్ల్యు కార్మికుల సహకారంతో శుభ్రం చేయించారు. పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. పండుగను సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాహుల్, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు

**ప్రజాపక్షం/మందమర్రి:** మందమర్రిలోని పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్‌లో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయినులు సంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం, ఐక్యతా భావాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. చదువుతో పాటు మన సంప్రదాయాలను భావి తరాలకు అందించాలని విద్యార్థులకు సూచించారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మంత్రి చొరవతో రహదారిపై వీధి దీపాలు

### హర్షం వ్యక్తం చేసిన స్థానిక ప్రజలు

**ప్రజాపక్షం/మందమర్రి:** మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని పోస్టాఫీస్ నుంచి పాలచెట్టు వరకు రహదారిపై వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో చీకటి కారణంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానికులు రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి వెంటనే స్పందించి సింగరేణి మందమర్రి ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణను ఆదేశించడంతో సిబ్బంది రహదారికి ఇరువైపులా వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, జిఎం ఎన్. రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మంద తిరుమలరెడ్డిలకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఈ-వ్యర్థాల నిర్వీర్యానికి ప్రత్యేక డ్రైవ్

### మందమర్రి ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ

**ప్రజాపక్షం/మందమర్రి:** ఈవ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వీర్యం చేయడం ద్వారానే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని సింగరేణి మందమర్రి ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ అన్నారు. సంస్థ వ్యాప్తంగా అక్టోబర్ 2 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిఎం కార్యాలయంలో ఈవేస్ట్ సేకరణ డ్రైవ్‌ను ఆయన ప్రారంభించారు. కార్యాలయాల్లో, ఇళ్లలో నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులను సాధారణ చెత్తతో కలపకుండా బాధ్యతాయుతంగా పారవేయాలని సూచించారు. గనులు, కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం జివిఎల్. ప్రసాద్, డిజిఎం సిహెచ్.అశోక్, ఎజిఎంలు బాలాజీ భగవతీ ఝా, ఆర్‌విఎస్‌ఆర్‌కె. ప్రసాద్, డిజిఎం భుక్యా దేశాయ్, ఐటి డిప్యూటీ మేనేజర్ రవి, పర్చేస్ అధికారి బాబు, అటవీ శాఖ అధికారి నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

## వరికి ఎండు ముప్పు

### ఎఇఓ రాజశేఖర్ సూచనలు

**ప్రజాపక్షం/మందమర్రి:** వరి పంటకు బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు సోకే ప్రమాదం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ విస్తరణ అధికారి (ఎఇఓ) రాజశేఖర్ సూచించారు. శుక్రవారం మండలంలోని నార్లాపూర్ పరిసరాల్లో సాగు చేస్తున్న వరి పొలాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొన్ని చేలలో ఆకు ఎండు తెగులు లక్షణాలు కనిపించినట్లు తెలిపారు. నివారణ చర్యల్లో భాగంగా 200 లీటర్ల నీటిలో 600 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్, 80 గ్రాముల ప్లాంటోమైసిన్ కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. పంటను నిరంతరం గమనిస్తూ వ్యవసాయ అధికారుల సలహాల మేరకు సిఫార్సు చేసిన మోతాదులోనే మందులు వాడి పంట నష్టాన్ని నివారించుకోవాలని పేర్కొన్నారు.



## బతుకమ్మ ఘాట్ వద్ద శుభ్రత పనులు




**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం పట్టణం ఏకాలనీలోని బతుకమ్మ ఘాట్ చెట్లు, పొదలతో అపరిశుభ్రంగా మారిన విషయమై ఈనెల 5న 'బతుకమ్మ' ఘాట్ ఇలా..మహిళలు ఆడేదెలా..! అనే శీర్షికన ప్రజాపక్షంలో ప్రచురితమైన కథనానికి రామగుండం నగర పాలక అధికారులు స్పందించారు. శుక్రవారం జేసీబీ వాహనంతో బతుకమ్మ ఘాట్‌కు సంబంధించి నీటి కాలువకు ఇరువైపుల చెట్లు, పొదలు తొలగించి శుభ్రం చేశారు. చుట్టూ పరిసరాల్లో మహిళలు బతుకమ్మ ఆడేందుకు వీలుగా నేల చదును చేపట్టారు. అదేవిధంగా బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు వీలుగా నీటి కాలువ వద్ద దారి సౌకర్యం కల్పించారు.

## కిరాణా దుకాణంలో జోరుగా మద్యం అమ్మకాలు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో ప్రధాన కూడలిలోని కిరాణా దుకాణాల్లో మద్యం అమ్మకాలు జోరందుకున్నాయి. గ్రామంలో ఎలాంటి టెండర్లు వేయకపోవడంతో అదునుగా భావించిన కొందరు కిరాణా దుకాణ నిర్వాహకులు జనావాసాల మధ్య అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.గ్రామంలోని ప్రధాన కూడలిలో ప్రయాణికులకు ఇబ్బంది కలిగించేలా అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు చేస్తున్న పోలీసులు గాని ఎక్సైజ్ అధికారులు గానీ పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. గుట్టు చప్పుడు కాకుండా చాటుమాటుకు నడిచే మద్యం విక్రయాలు, ఇలా ఏకంగా కిరాణా దుకాణాల్లోనే అమ్ముతుండడంతో మహిళా వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు ఎక్సైజ్ అధికారులు ఏరులై పారుతున్న మద్యాన్ని అరికట్టాలని మహిళలు వాపోతున్నారు.

## బాధిత కుటుంబానికి సిఎం రిలీఫ్ చెక్కు

**ప్రజాపక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీరుపూర్ మండలంలోని తాళ్లధర్మారం గ్రామానికి చెందిన తోట ప్రమీల అనే మహిళ తీవ్ర అనారోగ్యంతో ప్రైవేటు ఆస్పత్రిలో చేరి చికిత్స నిమిత్తం భారి మొత్తం లో ఖర్చు చేసుకోని ఆర్థికంగా త్రీవ ఇబ్బందుల్లో ఉన్న విషయం గుర్తించినా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తక్షణమే స్పందించి సిఎంఆర్ఎఫ్ సహాయాన్ని చేయించారు.ఈమేరకు శుక్రవారం రూ.(88000) (ఎనుభై ఎనిమిది వేల రూపాయలు) విలువ గల చెక్కును గ్రామా ప్రజాప్రతినిధులు.స్థానిక నాయకులు బాధిత మహిళ తోట ప్రమీల స్వగృహానికి స్వయంగా వెళ్లి అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్,ఎంపిటిసి నాయకులు,యూత్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ చికిత్సలో అధునాతన సాంకేతిక విప్లవం

### డాక్టర్ సుమంత్ కుమార్




**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** క్యాన్సర్ నివారణకు ప్రస్తుతం ఎన్నో అధునాతన వైద్య విధానాలు అందుబాటులోకి వచ్చాయని,రోగులందరికీ ఒకే రకమైన చికిత్స కాకుండా వారి శారీరక స్థితిగతులు,వ్యాధి తీవ్రతను బట్టి ప్రత్యేకమైన చికిత్స అందిస్తున్నామని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి క్యాన్సర్ మరియు రక్త సంబంధిత వ్యాధుల నిపుణులు డాక్టర్ సుమంత్ కుమార్ మల్లుపట్టు తెలిపారు.పెద్దపల్లి కమాన్ రోడ్డు ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలోడాక్టర్ సుమంత్ కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్‌ను పూర్తిగా అదుపు చేయడం లేదా వ్యాధి తీవ్రతను తగ్గించడమే కాకుండా, రోగి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే రేడియేషన్ థెరపీచికిత్స యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.చికిత్స ద్వారా వచ్చే దుష్ప్రభావాలను కనిష్ట స్థాయికి పరిమితం చేస్తూ,అవసరమైన చికిత్సను మరింత ప్రభావవంతంగా అందించడానికి నూతన సాంకేతిక పరిజ్ఞానం ఎంతో దోహదపడుతోందన్నారు.రేడియేషన్ థెరపీ యంత్రమైన హైపర్‌సైట్ ను వినియోగిస్తున్నామని తెలిపారు.ఈ అధునాతన పద్ధతి ద్వారా క్యాన్సర్ సోకిన భాగాన్ని మాత్రమే అత్యంత కచ్చితత్వంతో లక్ష్యంగా చేసుకుని చికిత్స అందిస్తామని,దీనివల్ల వ్యాధి సోకని చుట్టుపక్కల ఉండే ఆరోగ్యకరమైన కణజాలానికి ఎలాంటి హానీ కలగదని వివరించారు.స్థానిక ప్రజల సౌకర్యార్థం సూర్య ప్రయోగశాలలో ప్రతి నెలా రెండు మరియు నాల్గవ బుధవారాల్లో వైద్య సేవల నిమిత్తం అందుబాటులో ఉంటానని డాక్టర్ సుమంత్ కుమార్ వెల్లడించారు.ఈ విలేకరుల సమావేశంలో యశోద ఆసుపత్రి వ్యాపార ప్రచార నిర్వాహకులు లక్ష్మణరావు,కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయాల సాధన, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిద్దాం

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** అమరుల ఆశయాల సాధన, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమరయ్య, ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున తెలంగాణ ప్రజా ఫ్రంట్ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పెద్దపల్లి జిల్లా కేంద్రం, అమర వీరుల స్తూపం వద్ద నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య పతాకావిష్కరణ చేశారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య మాట్లాడుతూ, పులిపాక రవీందర్ లు మాట్లాడుతూ 2010 అక్టోబర్ 9న ప్రజా యుద్ధనౌక గద్దర్ తొలి అధ్యక్షుడిగా ఏర్పడిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ 16 సంవత్సరాలుగా పౌర ప్రజాస్వామ్య హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం, దున్నేవాడికి భూమి,నీళ్లు–నిధులు–నియామకాల సాధన కోసం అనేక ప్రజా ఉద్యమాలునిర్వహించిందన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా ప్రజాస్వామిక, సామాజిక న్యాయ తెలంగాణ సాధన కోసం ప్రజా ఫ్రంట్ తన పోరాటాలను కొనసాగిస్తుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ఇతర హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, భూమి, కార్మిక హక్కులు వంటి రంగాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఇతర ప్రజా సంఘాలతో కలిసి భవిష్యత్తులో విస్తృత ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న మాట్లాడుతూ, తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సమగ్ర వ్యవసాయ విధానాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని, సాగునీటి సౌకర్యాలు మెరుగుపరచాలని కోరారు. మహిళలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సీ,ఎస్టీలపై దాడులను అరికట్టి అత్యాచార నిరోధక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు.ప్రజాస్వామిక హక్కులను పరిరక్షించాలని,ప్రజల నిరసన తెలిపే హక్కును హరించే నిర్బంధ చట్టాలను రద్దు చేయాలని, తెలంగాణ ఉద్యమకారులపై నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.కె. విశ్వనాథం, వెల్తురు సదానందం,రెడ్డి రాజుల సంపత్,-భీమన్నా, గూళ్ల రాజు,సిహెచ్ యాకుబ్, కే రాజు,కాంపల్లి అంజయ్య, దస్త గిరి, మోహన్, బండారి చంద్రయ్య పాల్గొన్నారు.

# రామగుండం ఎమ్మార్వో కార్యాలయానికి అవార్డు!

**ప్రజాపక్షం/రామగుండం :** హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమాచార హక్కు వారోత్సవాలు2026 ముగింపు వేడుకల్లో భాగంగా ప్రత్యేక కేటగిరి విభాగంలో రామగుండం మండల రెవెన్యూ కార్యాలయం ఉత్తమ అవార్డుకు రాష్ట్రస్థాయిలో ఎంపికైంది. శుక్రవారం రామగుండం తహసీల్దార్ కొలుగూరి రవీందర్‌రావు రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార ప్రధాన కమిషనర్ డాక్టర్ జి.చంద్రశేఖర్‌రెడ్డి, డీజీపీ సివి.ఆనంద్, పలువురు ఐఏఎస్ అధికారులు పాల్గొని రవీందర్‌రావును అభినందించారు. గత పదేళ్లుగా ఆర్‌టిఐ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం పట్ల రామగుండం ఎమ్మార్వో కార్యాలయానికి ఈ పురస్కారం లభించింది. సమాచార హక్కు చట్టం అమలులో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం పట్ల రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించడం అభినందనీయమని పలువురు తహసీల్దార్ రవీందర్‌రావును కొనియాడారు. ఇదేవిధంగా ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.



# బీర్‌పూర్ మండలంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ప్రజా పక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీరుపూర్ మండలంలోని గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు,ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి,ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్, టీచర్లు ,విద్యార్థి,విద్యార్థులు,గ్రామాల్ల సర్పంచ్ లు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత నేత్ర వైద్య శిబిరం

**ప్రజాపక్షం / చొప్పదండి :** చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం కరీంనగర్ శరత్ మాక్స్‌విజన్ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ ప్రారంభించారు.మున్సిపల్ కమీషనర్ కీర్తి నాగరాజు, ప్యాక్స్ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, ఆర్నకొండ ప్యాక్స్ చైర్మన్ ఎన్నం మనోహర్, 4వ వార్డు కౌన్సిలర్ కనుమల్ల రాజశేఖర్, 9వ వార్డు కౌన్సిలర్ గుర్రం రాజేందర్ రెడ్డి, 10వ వార్డు కౌన్సిలర్ గుర్రం సుజిత్ రెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్ పిట్టల వెంకటేష్, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్, కొత్త గంగారెడ్డి, చిల్ల శ్రావణ్ కుమార్, వడ్లూరి శ్యాంకుమార్, నేత్ర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**ప్రజాపక్షం/మానకొండూర్ :** మానకొండూర్ మండలం ఊటూరు గ్రామంలో ఈనెల 12న సోమవారం కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో కంటి వైద్యంతో పాటు జనరల్ ఫిజీషియన్, డెంటల్ వైద్య సేవలు కూడా అందుబాటులో ఉంటాయని ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్ల అద్దాలను అందించనున్నామని పేర్కొన్నారు. అవసరమైనవారికి రేకుర్తి కంటి ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ కూడా చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ నిర్వాహకులు కోరారు.

## రాష్ట్ర నాయకుడికి ఘన సన్మానం

**ప్రజాపక్షం/అంతర్గాం :**పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు సింగం సత్తయ్య గౌడ్ ఆధ్వర్యంలో కుక్కలగూడూరు కల్లుగీత కార్మికులు, గ్రామ ప్రజలు శుక్రవారం తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లును శాలువాతో ఘనంగా సన్మానించారు.సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌని సాంబయ్య, అంతర్గాం మండల నాయకులుకోల రామ్మూర్తి గౌడ్, పొన్నం అంజయ్య గౌడ్, శ్రీపతి తిరుపతి, ముక్కెర పోశయ్య,సింగం బుచ్చన్న,నేరెళ్ల రామయ్య, బొమ్మగాని కొండయ్య,పల్లె శ్రీను, ప్రభాకర్,నేరెళ్ల రాజ గౌడు, పల్లె సత్తయ్య, మహేష్,బైరు లచ్చయ్య,ఆరేళ్ల రవి,తదితరులు పాల్గొన్నారు.

### దుర్గమ్మ ఉత్సవాలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు సిపి

**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించి స్టేషన్ పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా దుర్గమ్మ ఉత్సవాలు, ఊరేగింపుల సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నేరాల నియంత్రణకు రాత్రి గస్తీని ముమ్మరం చేయాలని, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ముందుగా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్‌కు గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని 2 టౌన్ సీఐలు ప్రసాద్ రావు, లింగమూర్తిలు మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ సిబ్బంది నుంచి కమిషనర్ గౌరవ వందనం స్వీకరించారు.

# ఆపదలో ఆపన్న హస్తం

**ప్రజాపక్షం/ఎండపెల్లి :** ఆపదలో ఉన్న ఓ వ్యక్తి కి ఎండపెల్లి మండలంలోని యువకులు ఆపన్న హస్తం అందించి అండగా నిలిచారు.మండలం లోని జగదేవ్ పేట గ్రామానికి చెందిన క్యాతం సుధాకర్ గత ఐదు నెలల నుండి నోటి క్యాన్సర్ తో బాధపడుతున్నాడు.సుధాకర్ కు ఒక కూతురు,ఇద్దరు అబ్బాయిలు ఉండగా వారంతా చిన్నవారుగా ఉన్నారు.ఆర్థిక పరిస్థితులు సరిగా లేనప్పటికీ హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో సుధాకర్ చికిత్స పొందుతున్నాడు.విషయం గమనించిన ఆరవ వార్డు సభ్యుడు శశి కుమార్ సుధాకర్ పరిస్థితి పై వాట్సప్ గ్రూప్ లో పోస్ట్ పెట్టడం తో గ్రామం లోని యువకులు, గ్రామస్తులు తమ వంతు సహాయం అందించి అండగా నిలిచారు. శుక్రవారం వార్డు సభ్యుని ఆధ్వర్యంలో బాధితుడికి 28,600/ నగదును అందజేశారు.ఈ కార్యక్రమం లో ఎర్రగొకుల శశికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్,పెంబట్ల సత్తయ్య,తదితరులు ఉన్నారు.



# ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు



**ప్రజా పక్షం /దిలావర్‌పూర్ :** దిలావర్‌పూర్ ఆదర్శ విద్యార్థి పాఠశాలలో శుక్రవారం రోజున ముందస్తు బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు నూతన వస్త్రాలు ధరించి,రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, కోలాటాలు వేస్తూ, నృత్యాలతో సందడి చేశారు. అనంతరం బతుకమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, సంప్రదాయబద్ధంగా పాటలు పాడుతూ స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పండుగ శోభను పెంచారు.

**మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల పట్టణంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు శుక్రవారం హోరెత్తిపోయాయి. పట్టణంలోని వివిధ పాఠశాలలు, కళాశాలల్లో దసరా సెలవులు ఉండటం, విద్యార్థినీ విద్యార్థులు అర్ధవార్షిక పరీక్షలు ముగియడంతో విద్యా సంస్థల యాజమానులు ముందస్తుగానే విద్యార్థినీల ఆట పాటలతో రంగ రంగ వైభవంగా బతుకమ్మ పండుగ సంబురాలు నిర్వహించుకున్నారు. పట్టణంలోని శ్రీహర్ష జూనియర్ కళాశాలలో, ఆల్‌ఫోర్స్ జూనియర్ కళాశాల, బ్రిలియంట్ పాఠశాలల్లో ముందస్తుగానే విద్యార్థినీలతో బతుకమ్మ సంబురాలను యాజమాన్యాలు ఘనంగా నిర్వహించుకున్నాయి.

**బెల్లంపల్లి:** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు సంప్రదాయ పాటలు పాడుతూ నృత్యాలతో సందడి చేశారు. వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, విభాగ సమన్వయకర్త ఎం.ఎ.రేష్మ, సూపరింటెండెంట్ పుష్పాల శ్రీనివాస్, అధ్యాపక, బోధనేతర సిబ్బంది, పాల్గొన్నారు.

**ఖానాపూర్ రూరల్ :** ఖానాపూర్ మండలం బీర్నంది జడ్పీహెచ్ఎస్ లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.బీర్నంది గ్రామంలో పర్యటించిన జిల్లా డిఆర్‌డిఓ పీడీ విజయలక్ష్మి పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.విద్యార్థినిలు సంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ విద్యార్థినిలతో కలిసి డిఆర్‌డిఓ పీడీ విజయలక్ష్మి ఆడిపాడారు.నృత్యాలు చేసుకుంటూ వెళ్ళి బతుకమ్మలను నిమజ్జనం చేశారు.ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

**నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని వాసవి ప్రీప్రైమరీ పాఠశాలలో తెలంగాణ పూల పండుగ బతుకమ్మ వేడుకలను ముందస్తుగా అత్యంత ఘనంగా నిర్వహించారు. చిన్నారుల సందడి, కోలాహలం మధ్య ఈ వేడుకలు కన్నులపండువగా సాగాయి.చిన్నారులు వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను మోసుకొచ్చి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ ఇప్ప పోతరెడ్డి, డైరెక్టర్ జగదీశ్వర్ రెడ్డి,ప్రిన్సిపల్ సుహాసిని,ఉపాధ్యాయులు లిపిత, శ్రావణి,నాగరాణి పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు.చిన్నారుల ఆటపాటలు,బతుకమ్మ పాటలతో పాఠశాల పరిసర ప్రాంతమంతా పండుగ వాతావరణం సంతరించుకుంది.

**తానూర్ :** తానూర్ మండల కేంద్రంలో పిఎం ఎస్ హెచ్‌ఆర్ఐ జెడ్‌పిఎస్ఎస్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.పాఠశాల ఆవరణలో విద్యార్థులు,ఉపాధ్యాయులు కలిసి రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి,ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు.ఈ వేడుకల్లో పాఠశాల సిబ్బంది,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



**నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణ శివారులోని గండి రామన్న క్షేత్రం సమీపంలో కొలువుదీరిన నందిగుండం దుర్గామాత ఆలయంలో నవరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు 10 రోజుల పాటు అమ్మవారికి విశేష పూజలు, ప్రత్యేక ఆరాధనలు నిర్వహించనున్నారు. ఈ నెల 11న ఉదయం 5.30 గంటలకు ఆలయ వ్యవస్థాపకులు కొండాజీ వెంకటాచారి నేతృత్వంలో మాలధారణ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మాలధారణ స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ప్రతి రోజూ విశేష అలంకరణలు, పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు తెలిపారు. నవరాత్రుల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ప్రతిరోజూ ప్రత్యేక పూజల అనంతరం అన్నప్రసాదం అందించనున్నట్లు తెలిపారు. భక్తులు రూ.11,000 చెల్లించి శాశ్వత అన్నదాతలుగా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని, ఇతర వివరాల కోసం కింది నెంబర్ ను 9640276496 సంప్రదించాలని సూచించారు. ఆలయ కమిటీ సభ్యులు పోలిశెట్టి విలాస్, సాదం ఆనంద్, పూదరి జనార్దన్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

**మంచిర్యాల:** తెలంగాణ సంస్కృతి, విశిష్ట సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలను మంచిర్యాల పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా అత్యంత ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణతో తరలివచ్చి తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పాఠశాల ప్రాంగణంలో కొలువుదీర్చారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి చప్పట్లు కొడుతూ, లయబద్ధంగా సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా నృత్యాలు చేశారు. పూలను దైవంగా భావించి పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ సొంతమని, విద్యార్థులు చదువుతో పాటు మన మూలాలు, పండుగల విశిష్టతను తెలుసుకోవాలని సూచించారు. జోనల్ పిఇటి రాజేందర్, ఎజి విలాస్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



**కరీంనగర్ టౌన్ :** సంప్రదాయాలు, సంస్కృతి, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు సీతారాంపూర్‌లోని ఐవి సిబిఎస్ఈ పాఠశాలలో అంబరాన్నంటాయి. శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ముందస్తు బతుకమ్మ వేడుకలు రంగురంగుల పూల సోయగాలు, జానపద గీతాలు, కోలాటాల నడుమ అట్టహాసంగా జరిగాయి. పాఠశాల చైర్మన్ పసుల మహేశ్, డైరెక్టర్ జయశ్రీ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, కోఆర్డినేటర్‌లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**గంగాధర :** గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జీ ప్రిన్సిపాల్ ఇందూర మాట్లాడుతూ విద్యార్థినీలు చదువుతోపాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించి ఆచరించడం నేర్చుకోవాలని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల జీవనశైలి, ప్రకృతితో వారి అనుబంధం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థినీలు సంప్రదాయ దుస్తుల్లో హాజరై రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను పేర్చి తీసుకువచ్చారు. బతుకమ్మల చుట్టూ తిరుగుతూ సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా ఉల్లాసంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం రాజ మహేందర్, రాజు, మహేశ్వర్, సురేశ్, మనోహర్, శేఖర్, రాజు, వనిత, ప్రవీణ్ కుమార్, లైబ్రేరియన్ కళాశాల ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్ సెలెస్టియల్ హైస్కూల్‌లో పాఠశాల కరస్పాండెంట్ బుర్ర రాధాకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీలు సంప్రదాయ దుస్తులు ధరించి వివిధ రకాల రంగురంగుల పూలతో 5 అడుగుల ఎత్తైన భారీ బతుకమ్మను అందంగా పేర్చారు. ఈ వేడుకలలో పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ ఇందిర, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**కొత్తపల్లి :** కొత్తపల్లి మండలంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీలు సంప్రదాయ దుస్తులు ధరించి సృజనాత్మక నైపుణ్యంతో వివిధ రకాల పూలతో పోటాపోటీగా బతుకమ్మలను పేర్చి అలంకరించారు. పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాద రావు విద్యార్థినీలకు ఉపాధ్యాయులకు ముందస్తు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈపాఠశాల డైరెక్టర్లు అనూకర్ రావు, ప్రసూన, రశ్మీత, వినోద్ రావు, వియుఎం ప్రసాద్, హనుమంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**పెద్దపల్లి రూరల్ :** శుక్రవారం రోజున పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిగ్రీ విద్యార్థులు పాల్గొని ఎంతో భక్తిశ్రద్ధలతో రంగురంగుల పూలతో పత్రులతో బతుకమ్మలు పేర్చడం జరిగింది. కళాశాల మైదానంలో బతుకమ్మలను పెట్టి నృత్యాలు చేయడం జరిగింది. ఈ ఉత్సవాలు మన తెలంగాణ ప్రాంతంలో ఒక ప్రత్యేకత ఉందని ధనిక బేధ అని తేడా లేకుండా ఆడబిడ్డలు అందరూ పుట్టింటికి చేరి రంగురంగుల పూలతో అలంకరించి తొమ్మిది రోజులు ఎంతో ఆర్భాటంగా భక్తిశ్రద్ధలతో జరుపుకునే పెద్ద పండుగ అని మన వారసత్వం సంస్కృతి సాంప్రదాయాలు గుర్తు చేసుకుని ముందుతరాలకు ఈ సాంప్రదాయాలని అందించాలని వారికి తెలియజేసే గొప్ప పండుగ అని పాటలు కోలాటాలతొ పల్లెల నుంచి,పట్నాల వరకు సామూహికంగా జరుపుకొని వన్నెతరగని గొప్ప పండుగను తెలియజేశారు.తదుపరి విద్యార్థులకు బహుమతులు ప్రదానోత్సవం చేయడం జరిగింది.అల్లెంకి రజనీదేవి ప్రిన్సిపాల్ జే.రవీందర్ మరియు మహిళా ఉపాధ్యాయ రాళ్ళు పాల్గొన్నారు. మహిళా ఉపాధ్యాయురాళ్ళు ప్రత్యేకంగా తయారుచేసిన బతుకమ్మ అందరిని ఆకర్షించింది.

**ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలో ముందస్తు సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మండల పరిధిలోని ఓడేడ్, ముత్తారం,ఖమ్మంపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు తదితర గ్రామాల్లోని విద్యాసంస్థల్లో శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు వివిధ రకాల గుమ్మడి పూలతో బతుకమ్మలను అందంగా, ఆకర్షణీయంగా తయారు చేసి పాఠశాలలకు తీసుకువచ్చారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,నారాయణ,రావు,సునీల్ రెడ్డి, కమలాకర్,విజయ్ కుమార్,మమత,అరుణ,వెన్నెల,మాధవి, రాజేశ్వరి,దేవి తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

**ముత్తారం :**పెద్దపల్లి జిల్లా:తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోయారు. తీరొక్క పూలతో తయారుచేసిన బతుకమ్మల చుట్టూ చేరి,సాంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ,ఉత్సాహంగా ఆడిపాడి సందడి చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు,ప్రకృతి ఆరాధనకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను పలువురు కొనియాడారు.

**సంస్కృతిని కాపాడుకోవాలి – అధ్యాపకులు :** విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు,మన పండుగల విశిష్టతను భావితరాలకు తెలియజేయడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని కళాశాల అధ్యాపక బృందం పేర్కొంది.

**సుల్తానాబాద్ :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గర్రెపల్లిలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సుల్తానాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ బిరుదు కృష్ణ, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత హాజరయ్యారు. ప్రిన్సిపాల్ డా. గోల్డి బాల్బీర్ కౌర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ పర్యావరణ పరిరక్షణకు,తెలంగాణ సంస్కృతి పరిరక్షణకు ప్రతీక అని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**ఎల్లారెడ్డిపేట:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతిబింబమని, ప్రకృతి పర్యావరణంను రక్షించే అద్భుతమైన పండుగ అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ పద్మావతి అన్నారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం, సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ మహిళలు జరుపుకొనే ఈ పండుగ ఐకమత్యానికి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేస్తూ బతుకమ్మ పండుగ విశిష్టతను కాపాడుకోవాలని ఆమె సూచించారు. అధ్యాపకులు క్యాతం సత్యనారాయణ, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి వాసరవేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్, జ్యోతోతు శ్రీనివాస్, గజ్జెల గంగాధర్, అనుమల రవిచంద్ర, వెల్లండి సౌమ్య, అగోలం గౌతమీ, బోధనేతర సిబ్బంది విమల్ కుమార్, కనిమేని దేవేందర్, షాహీనా సుల్తానా, నిఖిల్ , ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

**నిర్మల్ టౌన్ :** శ్రీ భవానీ దేవి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో తొమ్మిది రోజుల పాటు నవరాత్రి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు,నిర్వాహకులు తెలిపారు.ఆదివారం (11వ తేదీ) ఉదయం 5:30 గంటలకు భక్తుల మాలాధారణతో ఈ నవరాత్రి ఉత్సవాలు అధికారికంగా ప్రారంభమవుతాయని వారు వెల్లడించారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ పావన నవరాత్రుల్లో ప్రతిరోజూ ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, అర్చనలు మరియు శ్రీ మహిషాసుర మర్దిని నిత్య పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ప్రత్యేక సేవలు & నిత్యాన్నదానం:నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి పుష్పాభిషేకం, తులాభార సేవలతో పాటు ప్రతిరోజూ ఆలయ ప్రాంగణంలో నిత్యాన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు తమ మొక్కుబడులు తీర్చుకోవడానికి తులాభార సేవను వినియోగించుకోవచ్చని, అలాగే అన్నదాన కార్యక్రమాలకు భక్తులు తమవంతు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ.. ఈ నవరాత్రి మహోత్సవాలను ప్రశాంతంగా, దిగ్విజయం చేయడానికి భక్తులందరూ విశేష సంఖ్యలో పాల్గొనాలి. మహిషాసుర మర్దిని అమ్మవారి దివ్య కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్నామని అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.